**DECEMBER 2023** **U/ID 30781/ULB4A**

Time : Three hours Maximum : 75 marks

PART A — (10 × 2= 20 marks)

I. క్రింది వానిలో పదింటికి 30 పదాలలో సమాధానాలు రాయండి.

1. 'మా వన్నెల విసనకట్ట యేమి చేయుచున్నది' అని పలికినవారు ఎవరు.

2. లింగరాజుగారి అభియోగము ఏమిటి?

3. 'కట్నాలకోసము గడ్డి కఱచువారికెల్ల నా పాట్లేఘటిల్లుగాక' అన్నదెవరు.

4. 'నాన్ కోపరేషన్' మూమెంటును ప్రారంభించింది ఎవరు.

5. పురుషోత్తమరావు పెద్ద కుమారై ఎవరు.

6. వీరయ్య ఎవరు.

7. బసవరాజు పెంపుడు తండ్రి ఎవరు.

8. లింగరాజు మూడవ భార్య ఎవరు.

9. వరకట్న సమస్యను చిత్రించిన నాటకం ఏది.

10. కాళింది ఆత్మహత్యకు ప్రేరణగా నిలించింది ఎవరు.

11. కాళ్ళకూరి నారాయణరావు జన్మస్థలం ఏది.

12. కమల బసరాజును స్వీకరించడానికి కారణమేమి.

PART B — ($5 \times 5 = 25$ marks)

II. ఈ క్రింది వానిలో ఐదింటికి సందర్భ సహిత వ్యాఖ్యలు రాయండి.

13. తండ్రి దురవస్థ తెలియును దైవమునకే

14. వసుధ, మొదలు కన్న వడ్డీ తీపి.

15. సకలధనము తీసికొని పోవు విధమేని తెలుపడయ్యె!

16. చూచినందులకు గూడ సుంక మీయవలెనెమో!

17. అడ్డేపుట్టు వనమానపు బుట్ట క్రింద నేర్పడిన్

18. రోజువడ్డీలు వచ్చిన రోజే రోజు.

19. పగవారికి న్విదింపవలదు.

PART C — ($3 \times 10 = 30$ marks)

III. ఈ క్రింది వానిలో మూడింటికి 500 పదాలలో సమాధానాలు రాయండి. 24 వ ప్రశ్న తప్పనిసరి.

20. ఆత్మహత్యకు పాల్పడేముందు కాళింది గావించిన ప్రబోధం విశ్లేషించండి.

21. లింగరాజు కొడుకు ద్వారా కట్నాన్ని ఎలా రాబట్టుకోవాలని ప్రయత్నించాడు.

22. బసవరాజులో పరివర్తన కల్గడానికి దారితీసిన పరిస్థితులు వివరించండి.

23. దావాలోని అంశాల్ని కమల న్యాయమూర్తికి వివరించిన విధానాన్ని పేర్కొనండి.

24. (a) మీ కళాశాలలో జరుపుకొనిన రిపబ్లిక్ దినోత్సవం గురించి మిత్రునికి లేఖ రాయండి.

లేదా

(b) నీవు చేసిన విజ్ఞాన యాత్ర గురించి మీ తండ్రిగారికి లేఖ రాయండి.

---